క్లుప్తంగా

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



పిట్లం: మండలంలోని రాంపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు శనివారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే హన్మంత్ సింధే చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం సర్పంచ్ నారాయణరెడ్డి మాట్లాడుతూ సీఎం, ఎమ్మెల్యేలు జొన్నలకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని చెప్పడం చాలా సంతోష కరం అన్నారు.

భిక్కనూరు: మండలంలోని రామేశ్వర్‌పల్లిలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.1.84 కోట్లు మంజూరు చేయడంతో సీఎం కేసీఆర్, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌ల చిత్ర పటాలకు స్థానికులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పోతిరెడ్డి, వీడీసీ అధ్యక్షుడు తక్కళ్ల నర్సరెడ్డి, విండో చైర్మన్ నాగార్తి భూంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోరు బావి తవ్వకం పనులు



లింగంపేట: మండలంలోని శెట్పల్లి గ్రామంలోని శ్రీకనకదుర్గ ముదిరాజ్ సంఘం ఆవరణలో శనివారం బోరుబావి తవ్వకం పనులను మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అట్టెం శ్రీనివాస్ ప్రారంభించారు. గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ ఆలయం నిర్మాణం చేస్తుండడంతో బోరు బావి తవ్వేందుకు ఎమ్మెల్యే నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

ప్రాణాలతో చెలగాటం ఆడుతారా?



భిక్కనూరు: ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నా అధికారులు పట్టించుకోరా అని కాచాపూర్ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీని మూసేయాలనే డిమాండ్‌తో చేపట్టిన దీక్షలు శనివారం నాటికి 19 రోజులకు చేరుకున్నాయి. యాజమాన్యం దిగి వచ్చి పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకునే వరకు దీక్ష కొనసాగిస్తామని వీడీసీ అధ్యక్షుడు మర్రి మైపాల్ తెలిపారు.

వాహనాల తనిఖీ



పెద్దకొడప్‌గల్: వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను దగ్గర ఉంచుకోవాలని ఎస్సై కోనారెడ్డి సూచించారు. శనివారం స్థానిక పోచారం చౌరస్తాలో వాహనాలను తనిఖీ చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని సూచించారు.

మహిళ అదృశ్యం

తాడ్వాయి: మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన గైని బాలమణి అనే మహిళ అదృశ్యమైనట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఈనెల 8న సదాశినగర్ మండలంలోని మర్కల్‌కు వెళ్లి వస్తానని కుమార్తె సోనీతో చెప్పి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ కన్పించక పోవడంతో బాలమణి కుమారుడు ప్రశాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

టాలెంట్ టెస్ట్‌లో ప్రథమస్థానం

కామారెడ్డి అర్బన్: మ్యాథ్స్ ఫైండర్స్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన సిరిగిరి ధరణి అనే విద్యార్థికి రూ.5 వేలు నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, నిర్వాహకులు గోపి, సహేందర్, సాయిమౌర్య పాల్గొన్నారు.

నేడు హనుమాన్ చాలీసా పారాయణం

కామారెడ్డి రూరల్: మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి హనుమాన్ ఆలయంలో ఆదివారం హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు శ్రీనివాస్‌శర్మ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

కాంగ్రెస్ సంబరాలు..



పిట్లంలో..



గాంధారిలో..



లింగంపేట అంబేద్కర్ చౌరస్తాలో టపాకాయలను కాలుస్తున్న కాంగ్రెస్ నాయకులు



సదాశివనగర్‌లో..



బాన్సువాడలో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

- కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుతో స్థానిక నాయకుల్లో ఉత్సాహం
- జిల్లా వ్యాప్తంగా టపాకాయలు కాల్చి, స్వీట్లు పంచుకున్న నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ఆ పార్టీ నేతలు జిల్లా వ్యాప్తంగా శనివారం టపాకాయలు పేల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. అక్కడి ఫలితాలే రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో ఇక్కడా పునరావృతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తాడ్వాయిలో పీసీసీ అధ్యక్షుడు మదన్‌మోహన్, ఎల్లారెడ్డిలో పీసీసీ కార్యదర్శి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి, రామారెడ్డిలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ మోహన్‌రెడ్డి, పిట్లంలో పట్టణ అధ్యక్షుడు బొడ్లరాజు, బాన్సువాడలో నియోజకవర్గం ఇన్‌చార్జి కాసుల బాల్‌రాజ్, లింగంపేటలో మండల పార్టీ అధ్యక్షుడు షరీఫ్, బిచ్కుందలో పీసీసీ డెలిగెట్ విఠల్‌రెడ్డి, మద్నూర్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వట్నాల్‌వార్ రమేశ్, గాంధారి మండలంలో ఆ పార్టీ నేతల ఆధ్వర్యంలో ఆనందోత్సాహంతో పెద్ద ఎత్తున టపాకాయలు పేల్చారు. అదేవిధంగా సదాశివనగర్‌లో మండల ప్రధాన కార్యదర్శి కాటిపల్లి జైపాల్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కోతి లింగారెడ్డి, తిర్మన్‌పల్లి సర్పంచ్ బాల్‌రెడ్డి, భిక్కనూరులో పీసీసీ కార్యదర్శి ఇంద్రకరన్‌రెడ్డి, నిజాంసాగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు జయప్రదీప్, బాల్‌సాయిలు, గౌస్, నస్రుల్లాబాద్‌లో మండల పార్టీ అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు.



తాడ్వాయిలో..



నిజాంసాగర్‌లో..



రామారెడ్డిలో..



దోమకొండలో..



బిచ్కుందలో టపాకులు కాల్చి సంబరాలు చేసుకుంటున్న నాయకులు



ఎల్లారెడ్డిలో బాణాసంచా కాల్చి సంబరాలను జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు



మద్నూర్‌లో కాంగ్రెస్ నేతలు..

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కుప్రియాల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న విండో చైర్మన్ మర్రి సదాశివరెడ్డి

సదాశివనగర్: మండలంలోని కుప్రియాల్ గ్రామంలో శనివారం విండో చైర్మన్ మర్రి సదాశివరెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ఆయన రైతులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సాయిరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఏలేటి భూంరెడ్డి, విండో సీఈవో కడెం భైరయ్య, రైతుబంధు జిల్లా డైరెక్టర్ గడీల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి రూరల్: మున్సిపల్ పరిధిలోని ఎస్సీ కాలనీలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీపతి యాదవ్, ఈశ్వర్, రైతులు కుంభాల ఎల్లయ్య, పెరుమాండ్ల రాజనర్సింలు, జగ్గ ఈశ్వర్ పాల్గొన్నారు.

గాంధారి: వ్యవసాయ మార్కెట్ యార్డులో డీసీసీబీ డైరెక్టర్ సాయికుమార్, జెడ్పీటీసీ శంకర్ నాయక్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంజీవు, ఏఎంసీ వైస్ చైర్మన్ రెడ్డి రాజు పాల్గొన్నారు.



అడ్లూర్‌లో..



గాంధారిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం..

15 నుంచి సీఎం కప్ టోర్నమెంట్

ఎల్లారెడ్డిరూరల్: సీఎం కప్ టోర్నమెంట్ 15 నుంచి నిర్వహిస్తామని ఎంపీడీవో నారాయణ తెలిపారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే జాజాల సురేందర్ హాజరు అవుతారని పేర్కొన్నారు.

లింగంపేట: సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి తెలి పారు. 100, 400 మీటర్ల పరుగు పందెం, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు.

ఉపాధిపై మహిళలకు ఉచిత శిక్షణ

కామారెడ్డి అర్బన్: ఉపాధిపై మహిళలకు టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటీ పార్లర్, జ్యూట్ బ్యాగుల తయారీలో 30 రోజుల పాటు పట్టణంలోని దేవునిపల్లి విద్యుత్‌నగర్‌లో ఉన్న అక్షయ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ శీలం భూపాల్ తెలిపారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే సర్టిఫికెట్ కోర్సుకు సిద్దిపేట, కామారెడ్డి, మెదక్, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందిన పదో తరగతి చదివిన వారు అర్హులని పేర్కొన్నారు. 18 నుంచి 40 ఏళ్లలోపు వయస్సున్న మహిళలకు శిక్షణతో పాటు ఉచిత భోజనం, వసతి కల్పిస్తామన్నారు. ఆసక్తి ఉన్న 17లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 74167 13338 నంబర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

జేపీఎస్‌లను క్రమబద్ధీకరించాలి



మాట్లాడుతున్న బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజు

కామారెడ్డి అర్బన్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు (జేపీఎస్), ఔట్ సోర్సింగ్ కార్యదర్శుల ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బి.బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక బీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శి బైరి సోని ఆత్మహత్య ప్రభుత్వ హత్యే అన్నారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం రూ. కోటి పరిహారం ఇవ్వడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు కె.రాజేందర్, నాయకులు హరిలాల్, డి.శంకర్, బి.రాజలింగం, పి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ



చెక్కుల పంపిణీ అనంతరం లబ్ధిదారులతో ఎమ్మెల్యే

కామారెడ్డి క్రైం: వివిధ ప్రమాదాల్లో మృతి చెందిన కామారెడ్డి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున మంజూరైన బీమా చెక్కులను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ప్రీమి యం చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి బల్వంత్ రావు తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి

బాన్సువాడ: పురపాల సంఘం పరిధిలో డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించుకున్న 46 మంది లబ్ధిదారులకు డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి శనివారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎవరూ చేయని విధంగా నియోజక అభివృద్ధికి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో 11 వేల ఇళ్లను మంజూరైనట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజాగౌడ్, నాయకులు అంజిరెడ్డి, గంగాధర్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తరలించేందుకు అగచాట్లు



నర్సింగ్‌రావ్‌పల్లి చౌరస్తాలో లారీల కోసం వేచిటన్న సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ

నిజాంసాగర్: కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించేందుకు లారీల కోసం సొసైటీ చైర్మన్లు, రెవెన్యూ అధికారులు, పోలీసులు రోడ్లపై పడిగాపులు కాస్తున్నారు. శనివారం మండలంలోని నర్సింగ్‌రావ్‌పల్లి చౌరస్తా లో గున్కుల్ సొసైటీ చై ర్మన్ వాజిద్ అలీతో పాటు అచ్చంపేట, మల్లూర్ సొసైటీ సిబ్బంది, పోలీసులు లారీల కోసం నిరీక్షించారు. లారీలు అందుబాటులో లేకపోవడంతో కేంద్రాల్లో ధాన్యం బస్తాలు నిల్వలు పేరుకుపోయా యి.

కార్యవర్గం

- వోబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడి నియామకం



సదాశివనగర్: మండలంలోని ధర్మారావ్‌పేట్‌కు చెందిన గంగాధర్ రావును బీజేపీ వోబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా గంగాధర్ రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బంటు భూమేశ్ తెలిపారు. జిల్లా కార్యదర్శిగా కుషాజి రా జేందర్ రావు, నియోజకవర్గ కో కన్వీనర్‌గా సంజీవ్‌రావులను నియమించినట్లు పేర్కొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



తాడ్వాయి: క్రీడలతో మానసిక ఉల్లాసం కలగడమే కాకుండా ఆరోగ్యంగా ఉంటారని డీసీఎంఎస్ డైరెక్టర్ నల్లవెల్లి కపిల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రాపహాడ్‌లో ఎమ్మెల్యే సురేందర్ సౌజన్యంతో నిర్వహించిన నియోకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని, ఓడిన వారు నిరుత్సాహానికి గురికాకుండా మళ్లీ ఆడే క్రీడల్లో తమ ప్రతిభను చూపాలన్నారు. మొదటి స్థానంలో నిలిచిన తాడ్వాయి జట్టుకు రూ.30 వేలు, రెండో స్థానం ఎర్రాపహాడ్ జట్టుకు రూ. 20 వేల నగదుతో పాటు జ్ఞాపికలను అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరెడ్డి, వైస్ ఎంపీపీ నర్సిములు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సంజీవులు, ఎంపీటీసీ జలందర్‌రెడ్డి, సరంచ్ నర్సారెడ్డి, ఆత్మకమిటి చైర్మన్ సాయిరెడ్డి, ఎస్సై ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో అభిషేకాలు



నిజాంసాగర్: మండలంలోని అచ్చంపేట గ్రామ అంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేకంగా అభిషేకాలు చేశారు. ఆలయ మరమ్మతులు ఇటీవల పూర్తి కావడంతో వేదపండితుడు సంజీవ్‌రావ్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఆనంతరం ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అనసూయ, ఎంపీటీ సుజాత నాయకులు సత్యనారాయణ, రమేష్‌కుమార్, దాచ కిషన్, ప్రవీణ్, రామక్రిష్ణ ఉన్నారు.

డ్రెయినేజీ పనుల పరిశీలన

బాన్సువాడ: దాల్‌మల్‌గుట్ట గుట్ట చుట్టూ నిర్మిస్తున్న ప్రహరీ పనులను శనివారం మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, కమిషనర్ రమేష్ పరిశీలించారు. పనులు పూర్తయిన తర్వాత గుట్టపై నుంచి తిలకిస్తే బాన్సువాడ పట్టణం పూర్తిగా కనబడుతుందన్నారు. రాబోయే రోజుల్లో పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని చైర్మన్ వెల్లడించారు. అదేవిధంగా పట్టణంలోని 13వ వార్డులో కొనసాగుతున్న డ్రెయినేజీ నిర్మాణ పనులను శనివారం కౌన్సిలర్ బాడి శ్రీనివాస్ పరిశీలించారు.

సంక్షిప్తం

వేంకటేశ్వరాలయ అభివృద్ధికి విరాళం

భిక్కనూరు: మండలంలోని తిప్పాపూర్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వరాలయం అభివృద్ధికి భిక్కనూరుకు చెందిన సప్తగిరి రైస్‌మిల్ యజమాని రూ. 31 వేల విరాళంగా అందజేశారు.

పేకాడితే కఠిన చర్యలు

పెద్దకొడప్‌గల్: పేకాట ఆడినా, బెట్టింగ్‌లు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కోనారెడ్డి హెచ్చరించారు. ఎక్కడైనా పేకాట ఆడుతున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

సెల్‌ఫోన్ రికవరీ

బీబీపేట: మండల కేంద్రానికి చెందిన దుబ్బోల్ల శ్రీనివాస్ జనగామ గ్రామంలో సెల్‌ఫోన్ పోగొట్టుకోవడంతో ఆయనకు ఫిబ్రవరిలో పోలీసులకు పిర్యాదు చేశారు. సీఈఐఆర్ ఆప్‌తో మొబైల్ లొకేషన్ ద్వారా గుర్తించి రికవరీ చేసిన ఫోన్‌ను ఎస్సై సాయికుమార్ బాధితుడికి అందజేశారు.